ChimataMusic.com
Patha Patala Parnasala

# గోరువెచ్చని సూరీడమ్మా.. పొద్దుపొడుపులా వచ్చాడమ్మా

**చిత్రం: జయసుధ (1980?)**

**పాడినవారు: సుశీల**

**సంగీతం: రమేష్ నాయుడు**

**గీత రచయిత:**

---

పల్లవి:

గోరువెచ్చని సూరీడమ్మా.. పొద్దుపొడుపులా వచ్చాడమ్మా

గోరువెచ్చని సూరీడమ్మా.. పొద్దుపొడుపులా వచ్చాడమ్మా

వద్దన్నా.. రావొద్దన్నా.. గుండెల్లో గుడిసె వేసి.. అది గుడిగా చేసి

ఆ గుడిలో.. దాగున్నాడమ్మా.. ఆ గుడిలో దాగున్నాడమ్మా..

గోరువెచ్చని సూరీడమ్మా.. పొద్దుపొడుపులా వచ్చాడమ్మా

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

మిట్టమధ్యానం నడినెత్తిన వచ్చాడు

మిట్టమధ్యానం నడినెత్తిన వచ్చాడు

ఒంటరిగా పోతుంటే ఎంటెంట పడ్డాడు..

వినకుండా పోతుంటే అరిచరిచీ పిలిచాడు

ఆ..అ హా ఆ.. ఆఆ.. పిలిచి పిలిచి అలుపొచ్చి పైకెక్కానన్నాడు..

వెతికి వెతికి అలకొచ్చి ఏడెక్కానన్నాడు!

ఆ ఏడి దిగాలంటే నా తోడు కావాలంట..

నే తోడు ఇస్తానంటే తను దిగి వస్తాడంట!

గోరువెచ్చని సూరీడమ్మా.. పొద్దుపొడుపులా వచ్చాడమ్మా

చరణం 2:

పొద్దుబూకేవేళ ఎదురుగా వచ్చాడు

పొద్దుబూకేవేళ ఎదురుగా వచ్చాడు

వెనుతిరిగి పోతుంటే వెనకెనకా పిలిచాడు..

పోనీ అని తిరిగేతే ఎరుపెక్కి ఉన్నాడు

ఆ..అ హా ఆ.. ఆఆ.. ఆగి ఆగి ఆగలేక దిగివచ్చానన్నాడు..

చూసి చూసి మత్తెక్కి పిచ్చెక్కిందన్నాడు!

ఆ పిచ్చి దిగాలంటే నా తోడు కావాలంట

నే తోడు ఇస్తానంటే పొమ్మన్నా పోడంట!

గోరువెచ్చని సూరీడమ్మా.. పొద్దుపొడుపులా వచ్చాడమ్మా

గోరువెచ్చని సూరీడమ్మా.. పొద్దుపొడుపులా వచ్చాడమ్మా

వద్దన్నా.. రావొద్దన్నా.. గుండెల్లో గుడిసె వేసి.. అది గుడి గా చేసి

ఆ గుడిలో దాగున్నాడమ్మా.. ఆ గుడిలో దాగున్నాడమ్మా..

ChimataMusic.com

గోరువెచ్చని సూరీడమ్మా.. పొద్దుపొడుపులా వచ్చాడమ్మా

Patha Patala Parnasala